www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 15 జూన్ 2024 | 5 | కాకినాడ

గ్రీవెన్స్‌ను వెంటనే ప్రారంభించాలి

ప్రజాశక్తి - కాకినాడ

సార్వత్రిక ఎన్నికల రీత్యా ప్రభుత్వ కార్యాలయాల్లో నిలిచి పోయిన గ్రీవెన్స్‌ను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని పౌరసంక్షేమ సంఘం ఒక ప్రకటనలో కోరింది. గ్రీవెన్స్ నిర్వహణ లేక పోవడం వల్ల సమస్యలు, అవస్థలు పెరిగాయని పేర్కొన్నారు. అసెంబ్లీ పార్లమెంట్ నియోజక వర్గ కేంద్రాల్లోని ప్రభుత్వ భవనాల్లో ఎంఎల్‌ఎ, ఎంపీలు ప్రత్యేక కార్యాలయాలు ఏర్పాటు చేసి ప్రజలు కలుసుకునే అవకాశం కల్పించాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు కోరారు. ప్రతి జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చౌక్ ఏర్పాటు, ప్రెస్ షెల్టర్, పోలీస్ కంట్రోల్ రూమ్, సిసి కెమెరాల నిర్వహణ, ప్రతి ఫిర్యాదుకు తక్షణ రసీదు అందించే ఏర్పాటు చేయాలన్నారు.

ఉసురు తీసిన ఉపాధి వలస

- కృష్ణాజిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
- జిల్లాకు చెందిన ఐదుగురు కూలీల దుర్మరణం



ప్రజాశక్తి - అమలాపురం, కాట్రేనికోన, ఉప్పలగుప్తం, కరప

చేపల వేటనే నమ్ముకున్న గంగపుత్రులు వారు. చేపలు పడితేగాని ఐదువేళ్ళు నోట్లోకి వెళ్లలేని పరిస్థితి. వేట లేకుంటే ఆరోజు ఇంటిళ్లపాదీ పస్తులుండాల్సిందే. వేట విరామం కావడంతో వారి ఉపాధికి గండి పడింది. ఈ నేపథ్యంలో ఇతర ప్రాంతాల్లోని చెరువుల్లో చేపల పట్టుబడికి వెళ్తుంటారు. కుటుంబం కోసం ఇలా ఎంత దూరమైనా ఉపాధి వేట సాగిస్తుంటారు. ఈ ఉపాధి వేటే వారి ఉసురు తీసింది. కృష్ణాజిల్లా సీతనపల్లి వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఐదుగురు మృతి చెందారు. ఈ ఘటనతో జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది.

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం ఎస్.యానాం‌కు చెందిన రేవు భూషణం(26), పెసంగి కనకరాజు(34), కాట్రేనికోన మండలం గెద్దనాపల్లికి చెందిన మాగాపు నాగరాజు(32), చింత లోవరాజు(31), కాకినాడ జిల్లా కరపకు చెందిన గండి ధర్మవరప్రసాద్(27) మృతి చెందారు. మరో ఐదుగురు కరప మండలం గొర్రిపూడికి చెందిన మేడిశెట్టి మహేష్‌కుమార్, గెద్దనాపల్లికి చెందిన చింతా దుర్గాప్రసాద్, ఎస్.యానాంకు చెందిన రేవు జ్ఞానేశ్వరరావు, మల్లాడి శ్రీకాంత్, సంగాని నాగేశ్వరరావు తీవ్రంగా గాయపడ్డారు.

మనవరాలిని ఎత్తుకుని రోదిస్తున్న నాగరాజు తల్లి సూర్యావతి

కన్నబిడ్డను చూడకుండానే...

ఉప్పలగుప్తం మండలం ఎస్.యానాంకు చెందిన రేవు భూషణం, పెసంగి కనకరాజు, రేవు గణేశ్వరరావు, సంగాని నాగేంద్రబాబు చెరువు చేపల పట్టుబడి నిమిత్తం శుక్రవారం తెల్లవారుజామున వ్యాన్‌పై కృష్ణా జిల్లాకు పయనమయ్యారు. కృష్ణా జిల్లా సీతనపల్లి వద్ద ప్రమాదానికి గురి కావడంతో భూషణం(26), కనకరాజు(34) అక్కడికక్కడే దుర్మరణం చెందారు. భూషణంకు ఇటీవలే వివాహం అయ్యింది. ప్రస్తుతం అతని భార్య గర్భిణీ. పుట్టబోయే బిడ్డ కోసం ఎన్నో కలలు కన్నాడు. బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని భార్యను కంటికి రెప్పలా చూసుకుంటున్నాడు. ఎలాంటి లోటు చేయకూడదని దూర పనిచేస్తూ ఉన్నదానితోనే సంతోషంగా గడుపుతున్నాడు. ఈ సమయంలో రోడ్డుప్రమాదంలో భూషణం మృతి చెందడంతో భార్య, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీర వుతున్నారు. బిడ్డను కూడా చూడకుండానే వెళ్లిపోయావంటూ అతని భార్య రోదిస్తున్న తీరు అందర్నీ కంట తడిపెట్టించింది. ఘటన తెలిసిన వెంటనే ఎంపిటిసి పెట్టా అప్పారావు, గ్రామ పెద్దలు కుటుంబాన్ని పరామర్శించారు.

అనాథలైన తల్లి, కుమార్తె

ఇదే ప్రమాదంలో మృత్యువాత పడిన కాట్రేనికోన మండలం గెద్దనా పల్లికి చెందిన మాగాపు నాగరాజు కుటుంబం పరిస్థితి మరీ దయనీయం. నాగరాజుకు తల్లి సూర్యావతి, భార్య, కుమారుడు సతీష్, కుమార్తె చంద్రిక ఉన్నారు. కొంతకాలం క్రితం విభేదాల నేపథ్యంలో నాగరాజు భార్య కుమారుడిని తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి తల్లి సూర్యావతి, కుమార్తె చంద్రికకు నాగరాజే అన్నీ తానై చూసుకుంటున్నాడు. నాగరాజు మరణ వార్తతో తల్లి సూర్యావతి, మనవరాలు చంద్రికతో బోరును విలపిస్తోంది. కుటుంబానికి ఆసరాగా ఉన్న కొడుకును కోల్పోవడం, ఒంటరైన మనవరాలిని పరిస్థితి ఏంటి? అని రోదిస్తున్న తీరు కలిచివేస్తోంది.

ఇదే గ్రామానికి చెందిన చింతా వీర వెంకట సత్యనారాయణకు ఐదుగురు కుమారులు. మూడవ కుమారుడు చింతా లోవరాజు మరణించగా, రెండవ కుమారుడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతుడు లోవ రాజుకు భార్య విజయలక్ష్మి కుమార్తె దేవిశ్రీ, కుమారుడు హేమంత్ ఉన్నారు. చిన్నారులైన పిల్లలతో లోవరాజు భార్య కన్నీరుమున్నీరైంది. ఇంటి యాజమానికి కోల్పోవడంతో తనకు దిక్కెవరు అంటూ రోదిస్తున్న ఆమెను ఆపడం ఎవరితరమూ కావడం లేదు.

ఆధారాన్ని కోల్పోయి...

కృష్ణాజిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కాకినాడ జిల్లా కరప మండలం గొర్రిపూడి గ్రామానికి చెందిన గండి ధర్మవరప్రసాద్(27) మృతి చెందాడు. మృతునికి భార్య వరలక్ష్మి ఏడాదిన్నరపాప ఉంది. వరలక్ష్మి ప్రస్తుతం నిండు గర్భిణి. తండ్రి సత్యనారాయణ వికలాంగుడు, తల్లి వరలక్ష్మి వినికిడి లోపం, తాత ధర్మారావు వద్దు వీరందరూ ధర్మవరప్రసాద్‌పైనా ఆధారపడి బతుకుతున్నారు ధర్మ మృతితో ఆ కుటుంబం షాక్‌లో ఉంది. తమకు దిక్కెవరు అంటూ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

మంత్రులకు శాఖల కేటాయింపు

- పవన్‌కు డిప్యూటీ సిఎంతో పాటూ మరో ఐదు శాఖలు
- దుర్గేష్‌కు పర్యాటకం, సినిమాటోగ్రఫీ
- సుభాష్‌కు కార్మిక శాఖ



పవన్‌కళ్యాణ్

కందుల దుర్గేష్

వాసంశెట్టి సుభాష్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

శాఖల కేటాయింపుపై ఉత్కంఠకు శుక్రవారం తెరపడింది. మంత్రులుగా జిల్లా నుంచి పవన్‌కళ్యాణ్, కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్ ఈ నెల 12న ప్రమాణ స్వీకారం చేశారు. కాని అప్పటి నుంచి శాఖలను కేటాయించలేదు. దీంతో గురువారం శాఖల కేటాయింపు ఉంటుందని అందరూ ఉత్కంఠగా ఎదురుచూశారు. అయితే మంత్రుల కేటాయింపుపై కసరత్తు పూర్తికాకపోవడంతో ముఖ్యమంత్రి ఎలాంటి ప్రకటన చేయలేదు. ఉదయభాగంలోని తన నివాసంలో తీవ్ర కసరత్తు అనంతరం శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంత్రులకు శాఖలను కేటాయిస్తూ ప్రకటన చేశారు. పిఠాపురం నుంచి గెలుపొందిన జనసేన అధినేతకు అందరూ అనుకున్నట్లుగానే డిప్యూటీ సిఎం పదవిని కట్టబెట్టారు. దానితో పవన్‌కళ్యాణ్ కోరిక మేరకు గ్రామీణ నీటి సరఫరా, అటవీ పర్యావరణ, శాస్త్ర మరియు సాంకేతిక శాఖలను కేటాయించారు. పవన్ కళ్యాణ్‌కు తనతో పాటూ సమాన స్థానం కల్పిస్తానని చంద్రబాబు చెప్పారు. ఆ మేరకు డిప్యూటీ సిఎం పదవిని పవన్‌కళ్యాణ్ ఒక్కరికే పరిమితం చేశారు. గత వైసిపిలో డిప్యూటీ సిఎంలను ఐదుగురికి కేటాయించారు. పవన్‌కు తగిన ప్రాధాన్యత ఇచ్చేందుకు ఆయనకు మాత్రమే డిప్యూటీ సిఎం పదవి చంద్రబాబు కేటాయించారు. అలాగే నిడదవోలు జనసేన ఎంఎల్‌ఎ కందుల దుర్గేష్ పర్యాటకం, సినిమాటోగ్రఫీ శాఖను, రామచంద్రపురం నుంచి పోటీచేసి విజయం సాధించిన టిడిపి ఎంఎల్‌ఎ వాసంశెట్టి సుభాష్‌కు కార్మిక శాఖను కేటాయించారు. శాఖల కేటాయింపుతో కూటమి నేతలు, కార్యకర్తల్లో సంబరాలు మిన్నంటాయి. తమ అభిమాన నాయకులకు మంత్రి పదవులు దక్కడంతో పెద్దపెద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. పలుచోట్ల బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. మంత్రులతో ర్యాలీలు నిర్వహించేందుకు ఇప్పటికే ఏర్పాటు చేసుకున్నారు. ... ఉన్న పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సరక్షించాలి

ప్రజాశక్తి - పిఠాపురం

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని శ్రీవిశ్వ విజ్ఞాన ఆధ్యాత్మిక పీఠం పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా అన్నారు. శుక్రవారం పట్టణంలో ఉమర్ అలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మొక్కలు పెంచడం వల్ల భూ వాతావరణం చల్లబడి తద్వారా అనేక రకాలైన అనారోగ్య సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. నాటే ప్రతి మొక్కా ఒక్కో ఆక్సిజన్ సిలిండర్‌తో సమానమన్నారు. తమ ట్రస్ట్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో వారం రోజులుగా పర్యావరణ పరిరక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రతి ఒక్కరు నా మొక్క నా శ్వాస అనే భావంతో పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలో భాగస్వామ్యం అవ్వాలని పీఠాధిపతి పిలుపునిచ్చారు. ట్రస్ట్ సభ్యులతో కలిసి అలీషా పట్టణంలో పలుచోట్ల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అహ్మద్ అలీషా, మహబూబ్ బాషా, హుస్సేన్‌షా, కబీర్‌షా, ఆర్.కె.శివరామకృష్ణ, రేఖా ప్రకాష్, సానబోయిన కృష్ణకుమార్, పీఠం సభ్యులు పాల్గొన్నారు.

తాగునీటి ఫిల్టర్ ప్లాంట్ పరిశీలన

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట పట్టణ ప్రజలకు తాగునీరందించే ఉండూరులోని ఎన్‌ఎఫ్‌సిఎల్ చెరువు వద్ద ఫిల్టర్ బెడ్‌ను, కుళాయి చెరువును మున్సిపల్ కమిషనర్ జె.రామారావు అధ్యక్షతన టిడిపి నాయకులు శుక్రవారం పరిశీలించారు. సామర్లకోటలో మంచినీటి సరఫరా మెరుగు పరచాలని గురువారం పెద్దాపురం నియోజకవర్గ స్థాయి అధికారుల సమావేశంలో ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప ఆదేశించిన విషయం పాఠకులకు విదితమే. ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులు కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్న తాగునీరు దుర్గంధ భరితంగా, బురదగా వస్తున్న నేపథ్యంలో వాటిని తాగేందుకు ప్రజలు ముందుకు రావడం లేదు. ఈ పరిస్థితుల్లో టిడిపి పట్టణ అధ్యక్షుడు అడబాల కుమారస్వామి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, టిడిపి కౌన్సిలర్ బలుసు వాసు తదితర నాయకులు శుక్రవారం సందర్శించారు. ఫిల్టర్ బెడ్ చెరువులో నీటిని మార్చాలని అధికారులకు నాయకులు సూచించారు. ఇంకా ఫిల్టర్ బెడ్‌లో మోటార్ల పనితీరు, బెడ్‌ల పనితీరు, క్లోరిన్, ఆలమ్ నిల్వలు, సిబ్బంది పనితీరు పై నాయకులు కమిషనర్‌ను ఆరా తీసి తెలుసుకున్నారు. కాగా సాధ్యమైన తొందరగా పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించాలని నాయకులు అధికారులను కోరారు. ఈ పరిశీలనలో టిడిపి నాయకులు వల్లూరి దొర, ఎస్.రత్నం, నక్కా జానకి రామయ్య, పదాల వీరబాబు, మెండం సత్తియ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న కాపు కళ్యాణ మండపం శుభ్రం చేసే కార్యక్రమాలను వీరు పరిశీలించారు.

ఫిల్టర్ బెడ్‌ను పరిశీలిస్తున్న కమిషనర్, నాయకులు

పని ప్రదేశం బాగుంటే మంచి ఫలితాలు

ప్రజాశక్తి - సామర్లకోట

కర్తవ్యం ఏదైనా మనం పనిచేసే ప్రదేశం బాగుంటే అక్కడ ఫలితాలు కూడా అంతే బాగా వస్తాయని ఎస్‌పి సతీష్ కుమార్ అన్నారు. జెకె కన్‌స్ట్రక్షన్స్ ఎండి ప్రభాకర్ ఆర్థిక సాయంతో ఆధునీకరించిన సామర్లకోట పోలీస్ స్టేషన్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎక్కడ పనిచేసినా ఆ ప్రదేశం ప్రశాంత వాతావరణంలో ఉంటే ఉద్యోగులు ఏకాగ్రతతో పని చెయ్యగలుగుతారన్నారు. స్టేషన్ ప్రస్తుతం రూపురేఖలు పూర్తిగా మారిపోయి ఆకర్షణీయంగా ఉందన్నారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలు మంచిగా పలుకరిస్తూ వారి సమస్యలను తక్షణం పరిష్కరించగలిగితే అంతకు మించి ఉత్తమ సేవలు ఉండవన్నారు. దాత ప్రభాకర్‌ను ఎస్‌పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం డిఎస్‌పి కె.లతా కుమారి, సిఐ సురేష్, క్రైమ్ సిఐ అంకబాబు, ట్రైనీ డిఎస్‌పి యశ్వంత్, ఎస్‌ఐలు వి.మౌనిక, పివిఎస్.మూర్తి, సతీష్ పాల్గొన్నారు.

ఆధునీకరించిన స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎస్‌పి

ఉచిత విద్య, వైద్యంపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

టిడిపి కూటమి ప్రభుత్వం ఉచిత పథకాలను రద్దు చేయాలని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఉప్పాడ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఎన్నో ఉచిత పథకాలు ఇచ్చామని చెప్పిన వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు చూశారని, ఎన్‌డిఎ కూటమి ఏర్పాటు చేసిన ప్రభుత్వం కూడా అటువంటి ఉచిత పథకాలకు తావు ఇవ్వకుండా ఉచిత విద్య, ఉచిత ఆరోగ్యం, వృద్ధాప్య పింఛను సక్రమంగా అమలు చేయాలన్నారు. ఈ రాష్ట్రం అభివృద్ధి వైపు చూసేలా, ప్రత్యేక హోదా కోసం పోరాటం చేసి సాధించాలన్నారు.

జెడ్‌పి హైస్కూల్లో సమస్యల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

రాయభూపాలపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్లో సమస్యలను శుక్రవారం టిడిపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో కొన్ని సమస్యలను గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న మంచినీటి వాటర్ ప్లాంట్‌ను వెంటనే రిపేరు చేయించి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని హెచ్‌ఎం గోనెపాటి మల్లేశ్వరరావుకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మన్యం ప్రసన్నకుమార్, కల్లూరి శ్రీను, పెనుమర్తి దొరబాబు, సానిపిని సురేష్ పాల్గొన్నారు.

సామాజిక పెన్షన్ల పెంపుతో సంబరాలు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

కూటమి ప్రభుత్వం సామాజిక పెన్షన్లను రూ.3,000 నుంచి రూ.4000, వికలాంగులకు రూ.6000 పెంపుపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టిడిపి నాయకులు బొదిరెడ్డి గోపీ, మూడి నారాయణ స్వామిని పూలమాలలతో సత్కరించి భారీ కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను, అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు ఎండగుండి నాగబాబు, కోనాల వెంకటరమణ, పెంద్ర శ్రీను, రాయుడు నాని, సుంకర వెంకన్న బాబు, సామంతుల గోపీ, పతివాడ రామకృష్ణ, వాగు రాజేష్, కోరాడ కృష్ణ, మామిడి లలిత తదితరులు ఉన్నారు.

టి-20 ప్రపంచ కప్ సూక్ష్మ కళాఖండం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం పట్టణానికి చెందిన స్వర్ణాభరణాల తయారీ కళాకారుడు, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత తాతాబత్తుల చేతిలో మరో సూక్ష్మ కళాఖండం రూపు దిద్దుకుంది. ప్రస్తుతం టి-20 ప్రపంచ కప్పు క్రికెట్ టోర్నమెంట్ జరుగుతున్న నేపథ్యంలో ఆయన ప్రపంచ కప్ సూక్ష్మ కళాఖండాన్ని రూపొందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో భారత్ విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ తాను 0.200 మిల్లీగ్రాముల బంగారంతో ఈ కళాఖండాన్ని రూపొందించానన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై హర్షం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

భూ రికార్డుల ఆధునీకరణ సాకుతో నీతి ఆయోగ్ సూచించిన రీతిలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ టైటిలింగ్ చట్టాన్ని ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఆ చట్టాన్ని రద్దు చేయడం హర్షణీయమని న్యాయవాది యనమల రామం పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తాత ముత్తాతల రికార్డులు భూమిని నిరూపించుకోకపోతే భూములపై హక్కులు పెండింగ్‌లో పడే పరిస్థితి నెలకొందన్నారు. దీనిపై ప్రజా సంఘాలు పలు ఆందోళనలు చేశాయన్నారు. సివిల్ కోర్టుల పరిధి నుంచి భూ టైటిలింగ్ వివాదాలను తొలగించడంతో రాష్ట్రవ్యాప్తంగా తమ న్యాయవాదులు 102 రోజులపాటు రిలే నిరాహార దీక్షలు కూడా చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కొమ్మూరి శ్రీనివాసరావు, డాక్టర్ బొండా సూర్యారావు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, చింతపల్లి సుబ్బారావు, పి.పార్థసారథి, రామారావు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, రాజా పాల్గొన్నారు.

ఉద్యానవనాల అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ

ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించే ఉద్యానవనాలను మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు తెలిపారు. శుక్రవారం ఆయన నగరంలోని వివేకానంద పార్కును సందర్శించారు. అక్కడ చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. పార్కు ఆవరణలోని పచ్చదనాన్ని, వాకింగ్ ట్రాక్, క్రీడా పరికరాలను పరిశీలించారు. వివేకానంద పార్క్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కమిషనర్‌ను కలిసి పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పిల్లల కోసం మరిన్ని క్రీడా పరికరాలు ఏర్పాటు, ట్రాక్ అభివృద్ధి సహా సమస్యలను కమిషనర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికే కాకినాడ వివేకానంద పార్కులో ఎన్నో సదుపాయాలు కల్పించామన్నారు. వాకర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు మరిన్ని అదనపు వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాకినాడ నగరంలోని ఇతర ఉద్యానవనాలను కూడా మరింత అభివృద్ధి చేసి సౌకర్యవంతంగా,ఆహ్లాదాన్ని తీర్చిదిద్దుతామన్నారు. ఈ సందర్భంగా వివేకానంద పార్క్ పరిసరాల్లోని పింక్ టాయిలెట్లు, ఇతర ప్రాంతాల్లోని స్మార్ట్ పబ్లిక్ టాయిలెట్లను కూడా కమిషనర్ సందర్శించారు. వీటన్నింటిని పూర్తిస్థాయిలో వినియోగంలో తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం డంపింగ్ యార్డ్‌ని కూడా సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.సత్యకుమారి, స్మార్ట్ సిటీ ఎస్‌ఇ పి.వెంకటరావు, ఇఇ మాధవి, డిఇ సుబ్బారావు, ఎఇ వై.నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌ను అభివృద్ధి చేస్తాం

ప్రజాశక్తి - కోటనందూరు

మోడల్ స్కూల్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎంఎల్‌ఎ దివ్వ యనమల దివ్య అన్నారు. శుక్రవారం హంసవరం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పుల్లా పద్మజ ఎంఎల్‌ఎ దివ్యను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ దివ్య ప్రిన్సిపల్ పద్మజను మోడల్ స్కూల్ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది ఇంటర్, పదో తరగతిలో విద్యార్థులు సాధించిన ప్రతిభను వివరించారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో బోధన అందించాలని సూచించారు.

ఎంఎల్‌ఎ దివ్యను కలిసిన స్కూల్ ప్రిన్సిపల్ సిబ్బంది

కార్టూ'నిజం'



రాక్ యాజమాన్యం అసత్యాలు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట రాక్ సిరామిక్స్ యాజమాన్యం జెసిఎల్ కార్యాలయంలో జాయింట్ మీటింగ్‌లో అబద్ధాలను వల్లే వేస్తోందని సిఐటియు జిల్లా కార్యదర్శి డి.క్రాంతి కుమార్ విమర్శించారు. రాక్ సిరామిక్స్ కంపెనీ గేటు ముందు 5వ రోజు శుక్రవారం కార్మికులు నిరసన కొనసాగించారు. ఈ నిరసనను ఉద్దేశించి క్రాంతి కుమార్ మాట్లాడుతూ రాక్ యాజమాన్యం రోజుకో అబద్ధం, పూటకో మాట మార్చుతూ కార్మిక శాఖ కార్యాలయంలో అబద్ధాలాడుతోందని విమర్శించారు. నష్టాలు వస్తున్నాయనే పేరుతో కార్మికులను బయటకు గెంటేయాలని ఆలోచన చాలా దుర్మార్గమైనదని అన్నారు. రాక్ సిరామిక్స్ నష్టాలు రావడం లేదని, మరింత ఎక్కువ లాభాలు సంపాదించుకోవడానికే కార్మికులను తొలగిస్తున్నారని విమర్శించారు. అబద్ధాలు ఆడడం మానుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, సతీష్, రామకృష్ణ, వరప్రసాద్, మల్లికార్జునరావు, గంగాధర్, క్రాంతి, మంగారావు, అర్జున్‌రావు, మూర్తి, సత్యనారాయణ, చంద్రన్న, ప్రభుదాస్, రామచంద్రుడు, రాజుబాబు, సతీష్ కుమార్, శివ నారాయణ, సుబ్బారావు పాల్గొన్నారు.

పరిశ్రమ ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు

టిడిపి ఐదు సంతకాలతో భరోసా

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి ఐదు సంతకాలతో రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు, రైతులకు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు, నిరుపేదలకు భద్రత, భరోసా కల్పించారని కాకినాడ రూరల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి అన్నారు. మెగా డిఎస్‌సి, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, పెన్షన్ పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, స్కిల్ సెన్సస్ ఫైల్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు సంతకాలు చేసిన నేపథ్యంలో హర్షం వ్యక్తం చేస్తూ వలసపాకల గ్రామంలోని మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి నివాసంలో పార్టీ శ్రేణులు, నియోజకవర్గంలోని ఐదు అంశాలకు సంబంధించిన లబ్ధిదారులతో కలిసి ప్రాతినిధ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్, రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన వెంటనే ఐదు ముఖ్యమైన ఫైల్లపై సంతకాలు చేసి రాష్ట్రంలోని అన్ని వర్గాలకు భద్రత, భరోసా కల్పించారన్నారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు దాదాపు 16,347 టీచర్ పోస్టుల భర్తీ కోసం డిఎస్‌సి నిర్వహించే ఫైల్‌పై ముఖ్యమంత్రి తొలి సంతకం చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు శ్రీకారం చుట్టారన్నారు. డిఎస్‌సి నిర్వహిస్తామని గత ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు హామీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేక పోయిందన్నారు. ప్రజల ఆస్తులకు అభద్రతను కల్పించే విధంగా గత ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేస్తూ ముఖ్యమంత్రి రెండో సంతకాన్ని చేశారన్నారు. దీని వల్ల రాష్ట్రంలోని రైతులు, ప్రజలకు వారి ఆస్తులపై పూర్తి భద్రత, భరోసా కల్పించారన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పింఛను పెంచే ఫైలుపై ముఖ్యమంత్రి సంతకం చేశారన్నారు. ఈ ప్రజలు తమ పార్టీకి భారీ మెజారిటీతో గెలిపించారన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ, నాయకులు

నేరాలు ఘోరాలు

కడియంలో యువకుని బలవన్మరణం

ప్రజాశక్తి- కడియం

మండల కేంద్రమైన కడియం గ్రామానికి చెందిన శింగన రేవంత్ దుర్గారావు(21) పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు. మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. శుక్రవారం దుర్గారావు తల్లి ఇంట్లో పనులు చేసుకుంటుంది. అనంతరం ఇంటి బయట వచ్చి ఇంటి పక్కనే షెడ్డులో దుర్గారావు అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గుర్తించింది. వెంటనే దుర్గారావు స్నేహితులకు సమాచారం ఇచ్చింది. కొనఊపిరితో ఉన్న దుర్గారావుని వెంటనే వారు బైకుపై కడియం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండటంతో రాజమహేంద్రవరం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేశారు. మరింత ఆందోళనకరంగా ఉండటంతో అక్కడ నుంచికాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో రేవంత్ దుర్గారావు మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

చెట్టు పైనుంచి పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రాజానగరం

మండలంలో పాలచరల్లో నేరేడు చెట్టుపై పండ్లు కోస్తుండగా కాలు జారి పడి గ్రామానికి చెందిన దేవాబత్తుల శివనాగదుర్గారావు(27) మృతి చెందాడు. దుర్గారావు పండ్ల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం బివిసి ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో నేరేడు చెట్టుపైకి ఎక్కి పండ్లు కోస్తున్నాడు. చెట్టు కొమ్మ విరిగడంతో కాలు జారి కింద పడ్డాడు. తీవ్రంగా గాయమైన ఆయన్ని స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆయన మృతి చెందాడని వైద్యులు తెలిపారు.చ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

భోగాపురంలో దారుణ హత్య

ప్రజాశక్తి-పిఠాపురం

మండలంలోని భోగాపురం గ్రామంలో వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బి.ప్రసాద్ వరుసకు మేనల్లుడు అయ్యే ఎన్.పద్మరాజు కలిసి కాకినాడ తాపీ పనికి వెళ్ళేవారు. పనికి సంబంధించిన డబ్బుల విషయంలో ఇరువురు మధ్య గత రాత్రి ఘర్షణ జరిగింది. తన డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తానంటూ పద్మరాజును ప్రసాద్ బెదిరించాడు. అనంతరం ప్రసాద్ గ్రామంలోని అమ్మవారి వారి గుడి ఆవరణలో నిద్రిస్తున్న సమయంలో తలపై బండ రాయితో మోది పద్మరాజు ప్రసాద్‌ను హతమార్చాడు. సమాచారం అందుకున్న రూరల్ ఎస్ఐ గుణశేఖర్, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. సిఐ మృతదేహాన్ని పరిశీలించి పిఠాపురం ప్రభుతాక్వసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

మహిళ ఆత్మహత్య కేసులో నిందితుని అరెస్ట్

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

అమరవల్లి గ్రామానికి చెందిన బోర కనకదుర్గ రామన్నపాలెం ఉటేరులో దూకి గత నెల 21న ఆత్మహత్య చేసుకుంది. ఆమె ఆత్మహత్యకు అదే గ్రామానికి చెందిన బోర చిన్న రమణారెడ్డి కారణమని గ్రామస్తులు సిపిఎం నాయకులతో కలిసి ధర్నా చేశారు. గురువారం రాత్రి చిన్న రమణారెడ్డిని అరెస్ట్ చేసి పిఠాపురం జెఎఫ్‌సిఎం కోర్టులో హాజరపరచగా రిమాండ్ విధించినట్టు ఎస్ఐ స్వామి నాయుడు తెలిపారు

లారీ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి -రౌతులపూడి

మండలంలోని పారుపాక గ్రామానికి చెందిన బండారు స్వామి లారీ ఢీకొని శుక్రవారం అక్కడికి అక్కడే మృతి చెందాడు. ఎస్.అగ్రహారం గ్రామ శివారులో ఉన్న జ్యూస్ ఫ్యాక్టరీ నుంచి తేటగుంట వైపుగా వెళ్తున్న బండారు స్వామిని లారీ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనా స్థలానికి ఎస్ఐ అబ్దుల్ నబీ చేరుకుని ప్రమాదానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి కారణమైన వారిపై చర్యలుః తీసుకుని మృతుని కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఎస్.అగ్రహారం, పారుపాక గ్రామాలకు చెందిన నాయకులు డిమాండ్ చేశారు.

హత్యాయత్నం కేసులో పదేళ్ల జైలు శిక్ష

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

హత్యాయత్నం కేసులో నరాల సూరిబాబుకు పదేళ్ల జైలు శిక్ష విధిస్తూ కాకినాడ మూడో అడిషనల్ అసిస్టెంట్ జడ్జి ఎన్.రమేష్ నాయుడు శుక్రవారం తీర్పు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి సర్పవరం సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ వెల్లడించిన వివరాల ప్రకారం కాకినాడ రూరల్ మండలం రవణయ్యపేట, పాత గైగోలుపాడుకు చెందిన నరాల కుమారిని సుమారు 20 ఏళ్ల క్రితం సూరిబాబు పెళ్లి చేసుకున్నాడు. ఆమెను అనుమానంతో వేధించడంతో గొడవలు జరిగేవి. 2022లో ఆమెను చాకుతో కడుపులో పొడిచి చంపడానికి ప్రయత్నించాడు. దీనిపై సర్పవరం పోలీస్ స్టేషన్లో హత్యాయత్నం కేసు నమోదు చేశారు. సూరిబాబుపై నేరం రుజువైనందున పదేళ్ల జైలు శిక్ష విధిస్తూ శుక్రవారం అసిస్టెంట్ సెషన్స్ కోర్టు జడ్జి ఎన్.రమేష్ నాయుడు తీర్పు ఇచ్చారు.

ఫోన్ పే పేర వ్యాపారులకు కుచ్చుటోపీ

ప్రజాశక్తి -కరప

కరపలో ఇద్దరు వ్యక్తులు ఫోన్ పే చేసినట్టు ఒక బియ్యం వ్యాపారిని మోసం చేసిన సంఘటన చోటు చేసుకుంది. శుక్రవారం దుర్గమ్మ గుడి సమీపంలో ఉదయం బియ్యం దుకాణం వద్ద రూ.10 వేల విలువ చేసే సరుకులు తీసుకుని వ్యాపారికి ఫోన్ పే ద్వారా అమౌంట్ పంపించామని స్క్రీన్ షాట్ చూపించారు. ఆ వ్యాపారి తన అకౌంట్లో అమౌంట్ చూసుకునేసరికి అమౌంట్ రాకపోవడంతో పోలీసులు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆ నెంబర్‌కు ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ అని వచ్చింది. కొత్త టెక్నాలజీతో మోసం చేసే ఇటువంటి వ్యక్తులు రెండు మూడు బృందాలుగా సంచరిస్తున్నారని, వ్యాపారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు.

రక్తదానం ద్వారా ప్రాణరక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం

రక్తదానం ద్వారా ఎందరో ప్రాణాలు రక్షించవచ్చని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు) అన్నారం. ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా స్థానిక లెక్చరర్స్ కాలనీలోని మట్టే నాగమణి, ఆదినారాయణ మెమోరియల్ రోటరీ బ్లడ్ సెంటర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు సరైన సమయంలో రక్తం అందుబాటులో లేకపోవడం వల్ల ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఆరోగ్యవంతమైన యువత రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ దివాకర్, రోటరీ ప్రెసిడెంట్ టి.సత్యనారాయణ, డి.గంగాధరుడు, కెఎస్ఆర్‌కె.చౌదరి, పైడిపల్లి చిన్ని, అద్దేపల్లి రమేష్, సిఎస్‌బి బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వరరావు, విస్సాప్రగడ వెంకటేష్, రాజారాం, విమలా రాణి, కొమ్మోజు లక్ష్మి, చల్లా జయశ్రీ, కాజులూరి నాగరాజు, మడగాల శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేటకు మత్స్యకారుల ఏర్పాట్లు

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

సముద్రంలో సుమారు 60 రోజుల తర్వాత చేపల వేటకు మత్స్యకారులు సర్వం సిద్ధం చేశారు. గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించి సముద్రంపై వేటకు వెళ్లేందుకు మత్స్యకారులు సిద్ధమయ్యారు. గత ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 అర్ధరాత్రి వరకు ప్రతి ఏడాదీ సముద్రంలో చేపల వేట నిషేధం అమలు అవుతుంది. జిల్లాలో యు.కొత్తపల్లి మండలం, కాకినాడ అర్బన్, కాకినాడ రూరల్, అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం, తాళ్లరేవు, కాట్రేనికోన, అల్లవరం, సఖినేటిపల్లి, తదితర మండలాల్లో వేట నిషేధం అమలవుతుంది. అమీనాబాద్ రేవు ఉప్పుటేరు వద్ద ఇతర రాష్ట్రాల వాహనాలు రాకపోకలు మొదలయ్యాయి.

తుని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

ప్రజాశక్తి-కోటనందూరు

తుని నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని ఎంఎల్ఎ యనమల దివ్య అన్నారు. శుక్రవారం తేటగుంటలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ప్రసార సమయంలో తుని, తొండంగి కోటనందూరు మండలంలో ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నట్టు తెలిపారు. వాటిని దృష్టిలో ఉంచుకుని సమస్యల పరిష్కారానికి ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నామని, త్వరలోనే వాటిని పరిష్కార దిశగా అడుగులు వేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింతమనేడు అబ్బాయి, మోతుక్కూరు వెంకటేష్, ఎస్.లోవరాజు కుసుమంచి శోభారాణి, పెనుముచ్చు నాగేశ్వరరావు, ఇనుగంటి సత్యనారాయణ పాల్గొన్నారు.

బోటు బోల్తా : ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-యు. కొత్తపల్లి

సముద్రపు అలల ఉధతికి ఒక బోటు బోల్తా పడి ముగ్గురు మత్స్యకారులకు గాయాలు పాలైన సంఘటన ఉప్పాడ తీరంలో చోటు చేసుకుంది. మూలపేట గ్రామానికి చెందిన బోటు యజమాని కోడా మసేన్ బోటుపై ఆరుగురు మత్స్యకారులు శుక్రవారం ఉదయం అమీనాబాద్ రేవు నుండి వేటకు వెళ్లారు. వేటకు వెళ్లే ప్రారంభంలోనే అలల ఉధృతి ఎక్కువై గట్టును ఢీకొని బోటు బోల్తా పడింది. బోటు ఒక్కసారి బోల్తా కొట్టడంతో బోటులో ఉన్న ఆరుగురిలో ముగ్గురు మత్స్యకారులు సముద్రంలోకి దూకి ప్రాణాలు రక్షించుకు న్నారు. మరో ముగ్గురు గాయాల పాలయ్యారు. వారిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. బోటు ధ్వంసం కావడంతో సుమారు రూ.ఐదు లక్షలు నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు.

గండేపల్లిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి-గండేపల్లి

గండేపల్లి గ్రామంలోని ఎస్‌సి కాలనీ సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే శుక్రవారం ఘనంగా నిర్వహించినట్టు సిడిపిఒ పూర్ణిమ తెలిపారు, శుక్రవారం నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగ్గంపేట ప్రాజెక్టు అధికారి పూర్ణిమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదేళ్లు నిండిన పిల్లలకు సర్టిఫికెట్లు ఇవ్వడంతో పాటు తదుపరి స్కూలుకు చేర్చే విధంగా వారి తల్లులకు అవగాహన కల్పించారు అనంతరం పిల్లలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్, నాగ పార్వతి, అంగన్‌వాడీ టీచర్స్, ఇందిరా ప్రియదర్శిని, జిఎస్ఇ.రాణి, కృష్ణవేణి, సుజాత పాల్గొన్నారు.

ఎంఎల్ఎను దాట్లను అభినందిస్తున్న యుటిఎఫ్ మండల శాఖ

ఎంఎల్ఎ దాట్లకు అభినందన

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మురమళ్లలో టి డి పి కార్యాలయం వద్ద నియోజకవర్గంలో ఉన్న అభిమానులు, ప్రభుత్వలో పనిచేస్తున్న వివిధ శాఖల ఉద్యోగులు, యు టి.ఎఫ్ మండల శాఖ, ఉపాధ్యాయులు శుక్రవారం నూతనంగా ఎన్నికైన ముమ్మిడివరం నియోజవర్గం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలువురు ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజును సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి.దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు ఎం.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పడమటి ఏడుకొండలు, ఎస్.జ్యోతి లక్ష్మి, ఎం.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఎ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని వినతి

రామచంద్రపురం: ఎస్ఎస్ఎ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని కోరుతూ జెఎసి ఆధ్వర్యంలో సంఘ సభ్యులు శుక్రవారం ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజును కలిసి వినతిపత్రం అందజేశారు. సమగ్ర శిక్షభియాన్ జెఎసి సభ్యులు, అన్ని విభాగాల సభ్యులు కలిసి ఎంఎల్ఎకు అభినందనలు తెలియ చేశారు. దీనికి స్పందించిన ఎంఎల్ఎ దాట్ల కచ్చితంగా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెఎసి అధ్యక్షులు చొప్పల వెంకన్నబాబు, ట్రెజరర్ వి.వెంకటరమణ పాల్గొన్నారు.

మీన్స్ కమ్ - మెరిట్ విద్యార్థులు ఖాతాను ఆధార్‌తో అనుసంధానించుకోవాలి

ప్రజాశక్తి ముమ్మిడివరం

మీన్స్ కం మెరిట్ కు ఎంపికై ఈ విద్యా సంవత్సరం స్కాలర్ షిప్ మంజూరు కానీ విద్యార్థులు తమ బ్యాంక్ ఖాతాలను ఆధార్ కు అను సంధానించుకోవాలని కేంద్ర విద్యా శాఖా మంత్రిత్వ శాఖా శుక్రవారం ఒక ప్రకటనలో కోరింది. ఈ విద్యా సంవత్సరంలో9,10,11, 12 తరగతులు చదువుతూ నేషనల్ స్కాలర్ షిప్ పోర్టల్/రెన్యువల్ చేసుకున్నప్పటికీ విద్యార్థి ఆధార్‌ను బ్యాంక్ ఖాతాతో అనుసంధానించనీ కారణంగా మంజూరు కాలేదని ప్రభుత్వ పరీక్షల వెబ్ సైట్ పేర్కొంది. లిస్టులో ఉన్న అభ్యర్థులు తమ బ్యాంక్ అకౌంట్ ను ఆధార్ తో సీడింగ్ చేసుకుని డిబిటి ద్వారా నగదు జమ అయ్యే విధంగా చేసుకోవాలని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు హెచ్ఎంలు పర్యవేక్షించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల సంచాలకులు డి.దేవానంద్ రెడ్డి తెలిపారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుపై హర్షం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ల్యాండ్ టైట్లింగ్ (భూ హక్కుల చట్టం) యాక్ట్ ను రద్దు చేయడంతో ఇండియా కూటమి ముమ్మిడివరం శాఖా హర్షం వ్యక్తం చేసింది. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బాలయోగి కలువ రోడ్ లోని కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి డిపార్ట్మెంట్ జిల్లా ఛైర్మన్ వడ్డీ నాగేశ్వర రావు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. **ఆలమూరు:** ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తూ సిఎం చంద్రబాబు రెండవ సంతకం చేయడంపై న్యాయవాది, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి కప్పల సునీల్ కుమార్ శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

ప్రజాశక్తి-అయినవిల్లి

జాతీయ గ్రామీణాభివద్ధి (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) పనులను, స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా అయినవిల్లి లంకలో పొడి చెత్త, తడి చెత్త షెడ్ నిర్మాణ పనులను ఎపిడిఒ డి.రాంబాబు పరిశీలించి శుక్రవారం పలు సూచనలు చేశారు. అయినవిల్లిలంక గ్రామం లో గ్రామ సర్పంచ్ కుమ్మరి మాధవి,ఉపసర్పంచ్ చిట్టూరి శ్రీనువాస్, యం.పి.టి.సి. దాసరి శైలజ, తదితరులు పాల్గొన్నారు.

తిరుమాలిలో రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

మండలంలోని తిరుమాలిలో గ్రామ దేవత నేరెళ్లమ్మ జాతరలో భాగంగా నిర్వాహకులు రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో రాష్ట్ర నలుమూలల నుండి 27 జట్లు పాల్గొన్నాయి. పోటీలను సీనియర్స్ జూనియర్స్ విభాగాలుగా విభజించారు. సీనియర్స్ విభాగంలో అనకాపల్లి జిల్లా లంకెలపాలెం జట్టు మొదటి స్థానం, మండపేట జట్టు ద్వితీయ స్థానం, కొవ్వాడ జట్టు మూడో స్థానంలో నిలిచాయి. విజేతలకు షీల్డ్‌తో పాటు, మొదటి బహుమతిగా రూ.12000, రెండో బహుమతిగా రూ.10000, మూడో బహుమతిగా రూ.8000 వేలు నగదు అందజేశారు. జూనియర్స్ విభాగంలో కొప్పవరం జట్టు ప్రథమ బహుమతి, దుళ్ల జట్టు రెండో బహుమతి, కొవ్వాడ జట్టు మూడో బహుమతి సాధించాయి. జనసేన నియోజకవర్గం ఇన్చార్జ్ పరుపుల తమ్మయ్య బాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వత్సవాయి సూర్యనారాయణ రాజు, చందువోలు రాజా, సూతి వీర ప్రభాకర్ పాల్గొన్నారు.

ఉపాధిలో సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - తాళ్ళరేవు

ఉపాధి హామీ పథకంలో ఉపాధి కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం తాళ్లరేవు ఎపిఒ తేజస్వినికి ఆయన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పలు గ్రామాల్లో ఉపాధి హామీ వేతనదారుల సమస్యలు తెలుసుకున్నామని చెప్పారు. పెండింగ్ వేతనాలు వెంటనే ఇప్పించాలని, జిల్లా నుంచి అనుమతులు వచ్చిన పనులను వెంటనే ప్రారంభించాలని, మేట్లకు మొబైల్ ఫోన్లు ఇచ్చి రీఛార్జ్ అమౌంట్ ఇవ్వాలని, వేతనదారులకు ఐడెంటి కార్డులు ఇవ్వాలని, ప్రతి వేతనదారుకూ రూ.300 వేతనం వచ్చేలా చర్యలు చేపట్టాలని, పని అడిగిన వారందరికీ జాబ్ కార్డులు ఇచ్చి పని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుప్పి అదృష్ట దీపుడు, ఎం.తణుకురాజు, నేరేడుమిల్లి త్రిమూర్తులు, సిహెచ్.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

కాలువపై తూరల తొలగింపు

ప్రజాశక్తి -కరప

కరప గ్రామంలోని కొత్త కాలువపై ఉన్న తూరలను అధికారులు నాయకులు చొరవతో తొలగించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన కరప గ్రామం చివర రామకంచె రాజ్ నగర్ కాలనీ ఎదురుగా ఉన్న రొయ్యల చెరువులకు వెళ్లేందుకు రహదారి కోసం పంట కాలువపై మూడేళ్ల తూరలు వేసి రోడ్డు నిర్మించారు. ఈ కాలువ చివర ఉన్న రైతులకు నీటి ఎద్దడి సమయములో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. భారీవర్షాలు కురిసినప్పుడు పేపకాయలపాలెం గ్రామంలోని పొలాలు వర్షం నీటితో మునిగిపోతున్నాయి. మూడేళ్ల నుంచి అధికారుల చుట్టూ నాయకులు తిరిగినా ప్రయోజనం లేకపోవడంతో కొత్త ప్రభుత్వం ఏర్పడగానే ఆ నాయకుల చొరవతో పేపకాయలపాలెం వంతెన వద్ద ఉన్న తూర్పు, చెరువుల వద్ద ఉన్న తూరలు రెండుచోట్ల ఒకరోజు తొలగించడంపై రైతులు నాయకులకు అధికారులకు కతజ్ఞతలు తెలిపారు.

ఆదిత్యలో ముగిసిన వర్క్ షాప్

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీలో బోధన, అభ్యాస ప్రక్రియను మెరుగు కోసం ఆదిత్య లెర్నింగ్ అకాడమీతో కలిసి ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ నిర్వహించిన ఐదు రోజుల సెన్సిటైజేషన్ ప్రోగ్రామ్ శుక్రవారం ఘనంగా ముగిసినట్టు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అధ్యాపక సభ్యులకు ఒబిఇ సూత్రాలు, పాఠ్య ప్రణాళిక రూపకల్పన, బోధనా వ్యూహాలు, మూల్యాంకన పద్ధతులపై సమగ్ర అవగాహన కల్పించినట్టు తెలిపారు. బెంగళూరుకు చెందిన రిసోర్స్ పర్సన్ ప్రొఫెసర్ డాక్టర్ టివి.సురేష్ కుమార్ విలువైన సమయాన్ని కేటాయించి, ఈ సెషన్‌లను విజయవంతం చేయడంలో ఎంతో సాయం చేశారు.

రక్తదానం సామాజిక బాధ్యత

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

రక్తం అవసరమయ్యే ప్రతి ఒక్కరికీ రక్తం అందించి ప్రాణాలు నిలిపే అవకాశం ఉన్నందున అర్హులైన ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానం చేయాలని డాక్టర్ బొండా సూర్యారావు పేర్కొన్నారు. రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్త దాతల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తం ఎంత విలువయిందో, ఆ రక్తాన్ని దానం చేస్తూ సమాజానికి ఎంతో మేలు చేస్తున్న రక్తదాతల విలువను గుర్తించడమే ప్రపంచ రక్త దాతల దినోత్సవ లక్ష్యమన్నారు. శాస్త్ర సాంకేతిక పరంగా ఎంత అభివృద్ధి చెందినా మనం సొంతంగా రక్తాన్ని తయారయ్యే విధానాన్ని కనిపెట్టలేదన్నారు. ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగినా, శస్త్ర చికిత్స సమయంలో, తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తం చాలా అవసరమన్నారు. బుద్ధ రాజు సత్యనారాయణ రాజు, చింతపల్లి సుబ్బారావు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, రాజా, ఎస్.శ్రీనగేష్, రామారావు, పార్థసారథి, కొమ్మూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పవర్ సిస్టం ఎనర్జీ వర్క్‌షాప్ ముగింపు

ప్రజాశక్తి-గండేపల్లి

ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో అఖిలభారత సాంకేతిక విద్యాశాఖ సౌజన్యంతో నిర్వహించిన వర్క్ షాప్‌లో శుక్రవారం రెండో రోజు పవర్ సిస్టమ్స్, ఎనర్జీ అనే అంశంపై అవగాహన కల్పించినట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ సపోర్ట్ వెక్టార్ మెషిన్ డెసిషన్ ట్రీ ఇంప్లిమెంటేషన్ ఇన్ పవర్ సిస్టం లోడ్ ఫోర్ కాస్టింగ్ ఆవశ్యకతను గురించి విద్యార్థులకు తెలిపారు. హైదరాబాద్ ఐఐటి నుంచి వచ్చిన డాక్టర్ కె.శివకుమార్ మాట్లాడుతూ స్మార్ట్ గ్రిడ్ ఐ ఆధారిత వ్యవస్థలలో ఏకీకరణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్స్ రవి కుమార్, కెవిఎస్.రామచంద్రమూర్తి, కె.మనోజ్ కుమార్ రెడ్డి, సిహెచ్.రాఘవేంద్ర, డాక్టర్ వైకెఎస్ సుబ్బారావు, డాక్టర్ రవీంద్ర, యుపి కుమార్ చతుర్వేది పాల్గొన్నారు.

వంతెనకు జిల్లా కలెక్టర్ 'హిమాన్షు శుక్లా' పేరు

ప్రజాశక్తి -మామిడికుదురు

పాశర్లపూడిలంక, లూటుకుర్రు మధ్య నిర్మిస్తున్న వంతెన

పాశర్లపూడి, లూటుకుర్రు గ్రామాలను కలుపుతూ వాడ్రేవు పల్లి డ్రెయిన్ పై నిర్మిస్తున్న వంతెన కి హిమాన్షు శుక్లా రామ సేతు వారధిగా నామకరణం చేస్తూ పాశర్లపూడి లంక గ్రామ పంచాయితీ శుక్రవారం తీర్మానం చేసింది. జిల్లా కలెక్టర్ కృషి వల్లే వంతెన నిర్మాణం సాధ్యమయిందంటున్న ప్రజలు చెబుతున్నారు. అంతకుముందు మామిడికుదురు -అప్పనపల్లి మధ్య నిర్మించిన వారధికి 'శుక్లా వారధిగా' నామకరణం చేశారు. పాశర్లపూడి లంక గ్రామపంచాయతీ పరిధిలోని లూటు కుర్రు, ఆదుర్రు, మగటపల్లి, వాసులకు సంబంధించి దగ్గర మార్గమయిన రహదారి మధ్యలో పాశర్లపూడి లంక, లూటుకుర్రు గ్రామాలను కలుపుతూ డ్రెయిన్‌పై నిర్మిస్తున్న వంతెన కు పాశర్లపూడిలంక పంచాయితీ తీర్మానం ద్వారా "హిమాన్షు శుక్లా రామ సేతు వారధి'గా నామకరణం చేసినట్లు పంచాయతీ రాజ్ ప్రాజెక్టు జిల్లా అధికారి అన్యం రాంబాబు తెలిపారు.

ఏరియా ఆసుపత్రి పరిశీలన

ప్రజాశక్తి- రామచంద్రపురం

పట్టణంలోని ఏరియా హాస్పిటల్ ను రాష్ట్ర క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ టి.రమేష్ శుక్రవారం పరిశీలించారు. ఆసుపత్రిలో రెండు రోజులుగా జరుగుతున్న క్యాన్సర్ స్క్రీనింగ్ ట్రైనింగ్ ప్రోగ్రాంను ఆయన పరిశీలించారు. అనంతరం ఏరియా హాస్పిటల్ లోని ట్రీట్మెంట్ యూనిట్ ల్యాబ్ పరిశీలించి కేసుల వివరములు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఐ .జాన్ లివ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో కూటమి విజయోత్సవాలు

ప్రజాశక్తి-మామిడికుదురు

టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం మామిడికుదురులో టిడిపి,జనసేన, బిజెపి ఉమ్మడి పార్టీ కార్యాలయం వద్ద కార్యకర్తలతో విజయోత్సవం నిర్వహించారు. టిడిపి నాయకులు ఎన్.రాంబాబు బోణం సత్య నాగశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు :** కొత్తపేట నియోజకవర్గం ఎంఎల్ఎ టిడిపి అభ్యర్థిగా బండారు సత్యానందరావు పోటీచేసి అఖండ విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆలమూరులోని శ్రీమురళీకృష్ణ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు తన ఇంట కుటుంబ సభ్యులు, ఉమ్మడి పార్టీ శ్రేణులతో కలిసి విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

సిఎం చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-కొత్తపేట

సంక్షేమం, అభివృద్ధి సిఎం చంద్రబాబుతోనే సాధ్యమని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా మొదటి సంతకంతోనే అయిదు హామీలు ఇచ్చిన ఘనత సిఎం చంద్రబాబుదని అన్నారు. రావులపాలెంలో శుక్రవారం సత్యానందరావు మాట్లాడుతూ సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన చంద్రబాబుకి, అలాగే నూతన మంత్రి వర్గానికి ముందుగా శుభకాంక్షలు తెలియజేశారు.

దస్తావేజులు పోయినవి

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, వలసపాకల రోడ్డు, రమణయ్యపేట, డో.నెం. 70-4-13రు కాపురస్తులు అయిరెడ్డి చంద్రరావు గారి కుమారుడు **అయిరెడ్డి సత్యనారాయణ** గారు యావన్మందికి తెలియ జేయునది ఏమనగా,

కాకినాడ రూరల్, రమణయ్యపేట, పిల్లివారి వీధి, డో.నెం.70-2-23/1బి & 70-2-23/1సి గల నా యొక్క ఆస్తికి సంబంధించి (1) ది.14-02-1996 సం॥రం, దస్తావేజు నెం.841/1996, (2) ది.14-02-1996 సం॥రం, దస్తావేజు నెం.842/1996, (3) ది. 26-07-1971 సం॥రం, దస్తావేజు నెం.2882/1971 దస్తావేజులను ది.11-06-2024 సం॥రం తేదీన మా ఇంటి నుండి సర్పవరం జంక్షన్‌లో గల మా షాపుకు వెళ్తుండగా మార్గ మధ్యంలో సదరు దస్తావేజులు పడిపోయినవి. కావున సదరు దస్తావేజులు ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు అందజేయగలరు.

అయిరెడ్డి సత్యనారాయణ
డో.నెం.70-4-13, వలసపాకల రోడ్డు,
రమణయ్యపేట, కాకినాడ - 533 005
సెల్: 9440217633

SSC సర్టిఫికెట్ పడిపోయినది

కర్రి లలిత, D/o. బ్రహ్మారెడ్డి, డో.నెం. 4-147, కొప్పవరం, అనపర్తి మండలంలో నివసిస్తున్న నేను దివి. 12-06-2024న నేను కొప్పవరం గ్రామం నుండి అనపర్తి మండలం వచ్చి నా SSC సర్టిఫికెట్ జిరాక్స్ తీసుకుని వెళ్ళు సమయంలో దారి మార్గంలో నా ఒరిజినల్ **నెం. 1308202252** SSC సర్టిఫికెట్ పడిపోయినది. దీనిని గురించి దారిలో వెతకగా సదరు సర్టిఫికెట్ నాకు దొరకలేదు. ఇది ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కు తెలుపవలసినదిగా కోరుచున్నాను. దీనిపై పోలీస్ కంప్లయింట్ ఇచ్చియున్నాను.

కర్రి లలిత, D/o. బ్రహ్మారెడ్డి
4-147, కొప్పవరం గ్రామం
అనపర్తి మండలం, సెల్: 7995059233

గ్రామపంచాయతీ కార్యాలయం, సమనస

టెండరు నోటీసు

రి.క.నెం.09/2024 తేది.14-06-2024

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం మండలం, సమనస గ్రామ పంచాయతీకి 2024-25 ఆర్థిక సంవత్సరమునకు అనగా ది. 01-4-2024 నుండి 31-3-2025 వరకు ఈ దిగువ షెడ్యూల్ దాఖల అవసరమగు సామాన్లు సరఫరా చేయుటకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 21-6-2024వ తేది మధ్యాహ్నం 11 గం॥ల నుండి 1.00 వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదే రోజున మధ్యాహ్నం 3 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు సీల్డు టెండర్లు తెరవబడును. నిర్ణీత ధరావత్తు చెల్లించి సదరు రశీదు టెండరుకు జతపరచవలెను. ఏవిధమైన కారణము చూపకుండా టెండర్లు రద్దు చేయుటకు, వాయిదా వేయుటకు సదరు అధికారికి అధికారము కలదు. మిగిలిన వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరము	కాలము	ధరావత్తు
1	వీధి దీపముల విడిభాగములు మరియు పిటింగులు సప్లయి చేయుటకు	2024-25 సం॥	200-00
2	PH సామాన్లు బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిలు, మలథిన్ మరియు పారిశుద్ధ్య సిబ్బందికి బట్టలు, సబ్బులు, కొబ్బరినూనె, చెప్పులు సప్లయి చేయుటకు	2024-25 సం॥	200-00
3	మంచినీటి సరఫరా పైపు లైను విడిభాగము సప్లయి చేయుటకు	2024-25 సం॥	200-00
4	స్టేషనరీ మరియు పుస్తకములు ఫారములు సరఫరా చేయుటకు	2024-25 సం॥	200-00

గమనిక: నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును.

శ్రీ పరమట శ్యాంకుమార్
సర్పంచ్, గ్రామపంచాయితీ, సమనస

సం/- **శ్రీ పి.శ్రీనివాసరావు,** పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, సమనస

యానాం వార్తలు

బదిలీ చేసినా వెళ్లని అధికారులు

ప్రజాశక్తి - యానాం

యానాం ప్రజా పనుల శాఖలో ఏళ్ల తరబడి పని చేస్తున్న జూనియర్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లను బదిలీ చేస్తూ మార్చి నెలలో పుదుచ్చేరి చీఫ్ ఇంజినీరు వీరసెల్వం ఆదేశాలిచ్చినప్పటికీ వారు వెళ్లడం లేదని పేర్కొంటూ కొందరు సమాచార హక్కు చట్టం ద్వారా ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం పిడబ్ల్యూడీ సబ్ డివిజిన్-1లో అసిస్టెంట్ ఇంజినీర్ కాళ్ల నాగరాజును సబ్ డివిజన్-2కు, జూనియర్ ఇంజినీర్ పివిఎన్.భాస్కరరావును సబ్ డివిజ న్-1కు బదిలీ చేశారు. వీరు చీఫ్ ఇంజినీరు ఆదేశాలను ధిక్కరిస్తున్నారని పేర్కొంటూ ఆర్‌టిఐ ద్వారా ఆదిమూలం శ్రీనివాస్ సమాచారం అడిగి తెలుకున్నారు. దీనిపై ఈఈ చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యార్థులకు పాఠ్య పుస్తకాల అందజేత

ప్రజాశక్తి - యానాం

2024- 25 విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు శుక్రవారం పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. స్థానిక రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ అశోక్ మాట్లాడుతూ నూతన విద్యా విధానం సిబిఎస్ఇ సిలబస్‌పై విద్యార్థులకు క్లుప్తంగా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఒ మునిస్వామి, విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్, ఎడిపిసి కమిడి ప్రభాకర్ రావు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE 1st ADDITIONAL SENIOR CIVIL JUDGE, KAKINADA

I.P.No.19/2022

Between:
Addala Durga Bhavani, W/o. Lovaraju, aged 28 years, D.No.3-11-42/1, Burma Colony, Kakinada ...Petitioner
and
Turaga Nagaraju & others ...Respondents

To: Respondents:
R14: Addala Suribabu, S/o. Not known, aged 45 years, Paddy Business, Anjaneyaswamy Temple Street, Velanka Village, Kirlampudi Mandalam.
R15: Addala Parvathi, W/o. Suribabu, aged 38 years, Housewife, Anjaneyaswamy Temple Street, Velanka Village, Kirlampudi Mandalam.

పై నెంబరు పిటిషన్‌లో 14వ మరియు 15వ రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**01-07-2024** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

డి.సుబ్రహ్మణ్యం
వి.వి.వి.ఎస్.ఎల్. కిరణ్
ఎం.ధనుంజయరావు
అడ్వకేట్స్, సుభద్ర ఆర్కేడ్, కాకినాడ
సెల్: 9849715132

నోటీసు

మహారాజశ్రీ రాజమహేంద్రవరం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

C.I.P. No. 29/2023

Between:
కొవ్వూరి అప్పారెడ్డి -పిటీషనర్
AND
1. యర్రంశెట్టి పార్వతి
2. బాసా నాగ సత్యవేణి -రెస్పాండెంట్లు

To:
యర్రంశెట్టి పార్వతి, W/o. రామకృష్ణ, 29 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 11-86, పల్లమ్మ గుడి వీధి, కడియం శివారు, కడియపులంక, కడియం మండలం, రాజమహేంద్రవరం JCJC.
-1వ రెస్పాండెంట్

పై నెంబరు పిటిషన్‌కు సంబంధించి 1వ రెస్పాండెంట్ యొక్క అప్పియరెన్స్ నిమిత్తం **దివి. 26-06-2024 వాయిదాగా అయి ఉన్నది. కాబట్టి మీరు ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ సంజాయిషీ దాఖలు చేసుకోవలెను. లేని ఎడల మీకు పరోక్షముగా తీర్మానింపబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది: 26-6-2024

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)
శ్రీ కె.సత్యనారాయణరెడ్డి
శ్రీ టి.వి.నారాయణరెడ్డి
పిటిషనర్ తరపు అడ్వకేట్స్

జనరల్ నోటీసు

మహారాజశ్రీ విజయనగరం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

C.I.P. No. 6/2024

Between:
సత్తి వెంకటేశ్వరరెడ్డి, S/o. బాలకృష్ణారెడ్డి, 39 సం॥లు, వ్యవసాయం మరియు వ్యాపారం, డోర్ నెం. 4-51, పాత ఆంధ్రాబ్యాంకు వీధి, రామవరం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి JCJC. -పిటీషనర్
AND
1. సబ్బెళ్ళ రామలక్ష్మణరెడ్డి, S/o. సాయిబాబా రెడ్డి, 42 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 10-62, SBI 2వ వీధి, సూపర్ బజార్ ఎదురుగా, కుతుకులూరు, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి JCJC.
2. మల్లిడి ఏసురెడ్డి, S/o. చంటిరెడ్డి, 47 సం॥లు, వ్యవసాయం, డోర్ నెం. 2-36, గొడ్డుకాలువ వీధి, రామవరం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి JCJC. -రెస్పాండెంట్లు

పై నెంబరు పిటిషన్‌కు సంబంధించి 1వ రెస్పాండెంట్‌ని Insolvent గా డిక్లేర్ చేయమని మరియు 1వ రెస్పాండెంట్, 2వ రెస్పాండెంట్ పేరున దివి. 07-02-2024న SRO, అనపర్తి వారి వద్ద దస్తావేజు నెం. 1239/2024, వ్రాయించి ఇచ్చిన దస్తావేజును రద్దు చేయించవలసినదిగా కోరుచూ పిటిషన్ దాఖలు చేసినారు. దీనికి సంబంధించి **దివి. 10-07-2024 వాయిదాగా అయి ఉన్నది.** దీనికి సంబంధించి ఎవరికయినా ఏవిధమయిన అభ్యంతరాలు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల స్వయముగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ సంజాయిషీ తెలియజేసుకోవలసినదిగా తెలియజేయడమైనది.

వాయిదా తేది: 10-7-2024

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)
శ్రీ వి.జి.సంతోష్
శ్రీ టి.వి.నారాయణరెడ్డి
పిటిషనర్ తరపు అడ్వకేట్స్